

# ఋణ వేదన

ఉన్నట్టుండి వీధిలో చెలరేగిన గొడవ విని ఆత్రంగా ఇంట్లోంచి బయటికి వచ్చాడు సత్యమూర్తి.

ఎదురింటి సుబ్బారావు మాస్టారు పంచె మోకాళ్ళ మీదికి ఎగ్గట్టి, చూపుడు వేలితో ముందుకి చూపుతూ రుద్రుడిలా తాండవం చేస్తున్నాడు ప్రళయతాండవం. సుబ్బారావు మాస్టారు సాధారణంగా, మౌనంగా, తన ధోరణేదో, తన పనేదో తా నన్నట్టుంటాడు. అలాంటివాడిని— తపస్సులోఉన్న సాంబశివుడిని మన్మథుడిలా రెచ్చగొట్టిన వాళ్ళెవరు? అనుకున్నాడు సత్యమూర్తి.

మన్మథుడు వెంకటపతి రూపంలో దర్శనం ఇవ్వగానే ఇంకా ఆశ్చర్యపోయాడు. సన్నగా, పొడుగ్గా, చలాకీగా,

"మనిషికి బుర్ర లేకపోతే ఎంత కష్టమో, నష్టమో, కుళాయికి బుర్రలేక పోయినా అంత కష్టనష్టమూను. బుర్ర లేని వా డెవరికీ ఉపయోగపడడు. అన్ని అవకతవక పనులే చేస్తాడు. అందరికీ హాని కలిగిస్తాడు. ఇబ్బందిగా తయారవు తాడు. అయితే, మన కుళాయి బొత్తిగా అంత నిరుపయోగమైనది కాదనుకోండి.

"మరో ముఖ్యమైన సంగతి. కుళాయిల వాడు మనల్ని ఎన్నిసార్లు హెచ్చరించాడో అందరికీ తెలుసు. ఈ సారి బుర్ర పోతే ఒక్క చుక్క నీరు రాకుండా మొత్తానికి కట్టేస్తానన్నాడు. బుర్ర దొంగిలించిన వాళ్ళని వినలేని బూతులు తిట్టాడు. వాడు కుళాయి మొత్తానికి కట్టేస్తే అందరికీ ఎంత ఇబ్బంది? ! ..."

"ఇంతకీ ఏమంటావు, బాబూ? ఏటి సెయ్యమంటావో అది సెప్పు! ఈ కబుర్లన్నీ ఉన్నవేగాని" అంది ఓ రెండు కుండల నిండు మనిషి.

"బుర్ర ఎవరూ తీసుకుపోకుండా చూడా లీ సారి, గట్టిగా!"

"ఎలా చూస్తాం?"

"జాగ్రత్తగా కనిపెట్టాలి."

"ఎలా కనిపెడతాం? ఎలా తెలు స్తుంది ఎప్పుడు తీసుకుపోతారో?"

"కాపలా ఎవరు కాస్తారు రాత్రీ పగలూ? అందరికీ ఏవో పనులుంటాయి."

సత్యమూర్తి చిరాకు పడ్డాడు. వాళ్ళ కిది అంత ముఖ్యం కానప్పుడు తను ఎందుకు పట్టించుకోవాలి? తను ఒక్కడికి జరగదా? ఏదో అవస్థ పడుతున్నారని తను జాలిపడి వాళ్ళ క్షేమం చూడబోతే... "నీ నెత్తిమీద తేలు ఉంది!" అని చెబితే, "చెప్పేవు గనక నువ్వే తియ్యి" అన్నట్టు ఉంది వీళ్ళ వరస.

"బాబూ!" అని పిలిచింది పాలుపోసే అప్పాయమ్మ.

"ఆ పూచీ నాకు వొదిలేండి. మా కొంప ఈ పైపు ఎదరగా కనిపిస్తానే ఉంది గదా? నాకు రాత్రి గడిగడిక్కీ తెలివి వస్తానే ఉంటాది. నాను కనిపెడ తాన్లే. ఎవురూ సూడకపోతే ఇదెవరింటి పెళ్ళి, బాబూ? మాకోసమే గదా తమ రేయించేరు బుర్ర ..."

సత్యమూర్తి అప్పాయమ్మని అభినం దించాడు. "వెరీగుడ్! చూడవలసిందే. మువ్వన్నట్టు ఇదెవరింటి పెళ్ళి?"

"అయ్యా!" పిలిచాడు నీళ్ళ కావిళ్ళు మోసే ఎంకటసామి.

"నాను దాదాపు పగలంతా ఈ సుట్టు పక్కలనే తిరుగుతూ ఉంటానండి. కనక పగలు ఎవురూ బుర్ర ఎత్తుకు పోతారన్న భయం తమకి అక్కర్లేదు. పోతే, రేత్రి అల్లా పంతులు గారింటి అరుగుమీద తొంగుంటాన్లెండి. అసలే సీమ సిటుక్కు మంటే నాకు తెలివి వస్తాది. బుర్ర ఎత్తుకుపోకుండా సూత్తాన్లెండి. తమ రింతా కష్టపడి వేయించింది మా కోసమే గదా ..."

"వెరీ వెరీ గుడ్!" అన్నాడు సత్యమూర్తి, సంతోషంతో.

ఎంకటసామి కావిడి పట్టుకుని అలా వెళ్ళనిచ్చి, అప్పాయమ్మ సత్యమూర్తిని సమీపించింది. చిన్నగొంతుచేసి, "తమరు ఆణ్ణి నమ్మకండి, బాబూ. ఇంతసేపూ ఊరుకున్నోడు నాను బుర్ర క్కాపలా ఉంటానంటే ఎలా సిద్ధమయినాడో చూసినారా? కుళ్ళుబోతు నాయాల! నాను బుర్రకి కాపలా ఉన్నట్టే ఉండి, అది దొంగలా దీస్తానని ఆడి కనుమానం, బాబూ! మీ కళ్ళు కప్పడానికి వా నిట్టా సెబుతున్నానని ఎంకటసామిగాడి దురా లోశన! మాకాని ముండాకొడుకు!" అంది.

మెటికలు విరిచింది.

నిశ్చేష్టు డయ్యాడు సత్యమూర్తి.

"తమరు నమ్మకండి. బాబూ! ఆడు నాబం లేకండా ఏ పనీ సెయ్యడు" అని వెళ్ళిపోయింది అప్పాయమ్మ.

ఎంకటసామి వచ్చి "ఏటి అంటంది, బాబూ, అది? అప్పాయమ్మకి మహా భక్తి పుట్టుకొచ్చింది నెండి కుళాయి మీద! అంత శ్రేద్ధ పుట్టిందంటే ఏదో ఉందన్న మాట కత!" నవ్వాడు గట్టిగా.

"నిజం, బాబూ! అప్పాయమ్మ కుళాయి బుర్రమీద మనసు పడే తమకి అట్టా మాటిచ్చినాది. నాను దానిటక్కులు కనిపెట్టే మీతో నాను కాపలా కాస్తా నన్నాను. తమరు దాన్నిమాత్రం నమ్మ బోకండి! సెడ్డ టక్కులాడి!"

సత్యమూర్తికి ఈ కుళాయి బుర్ర గొడవతో తన బుర్రని ఎవరో ఎత్తుకు పోయినట్టు ఖాళీగా, శూన్యంగా, అయోమయంగా అనిపించింది.

తరవాత స్నేహితులు వస్తే వాళ్ళతో వెళ్ళిపోయాడు. స్నేహితులు, కాలేజీ, ఇల్లు ... ఆలోచించడానికి కూడా తీరిక లేకపోయింది. రాత్రి పడుకోబోతూ వీధిలోకి వెళ్ళి చూసి వచ్చాడు. కొత్త బుర్ర గుడ్డి వెన్నెల వెలుగులో కూడా తళతళ మెరుస్తోంది. తృప్తిగా పడుకున్నాడు.



వినాయకుడు

చిత్రం— వై. బాలయ్య ( సిద్దిపేట )

వీధిలో గొడవతో తెలివి వచ్చి, "ఏమి టా గొడవ?" అని తండ్రి నడిగాడు.

"వెళ్ళి చూడు! వెళ్ళి చూడు!" అన్నా డాయన వ్యంగ్యంగా.

గబగబా వెళ్ళాడు బయటికి. కుళాయి చుట్టూ డడి కట్టేసి పోట్లాడు కుంటు న్నారు. "ఎవురికొచ్చిందో పోయీకాలం" అంటే — "ఏ వెధవగాడు కట్టు కున్నాడో పుణ్యం" అంటూ అప్పా యమ్మ, ఎంకటసామీ "నువ్వే చేసే" వంటే, "నువ్వే చేసే" వని తిట్టుకుం టున్నారు.

సత్యమూర్తి నిశ్చేష్టుడయి ఉండి పోయాడు.

కుళాయి మొండిగా, అడ్డూ ఆపూ లేకుండా విజృంభించేస్తోంది! ★